# వాసాలమర్రి.. ఆగం చేసిన కేసీఆర్

**మొదటి ఇందిరమ్మ ఇళ్ల పట్టాని ఆగవ్వ అందజేసిన మంత్రి**
**227 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**తుర్కపల్లి, జూన్ 19 మన సాక్షి :**

మాజీ సీఎం కేసీఆర్ వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆగం చేశాడని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల మంజూరి ఉత్తర్వుల పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సభ అధ్యక్షుడు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో 227 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాటల మాంత్రికుడు గత సీఎం కేసీఆర్ వాసాలమర్రిని దత్తత తీసుకొని ఆగం చేశారని అన్నారు. ఈనెల ఆరవ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆలేరు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వాసాలమర్రి గ్రామ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకురావడంతో గత ప్రభుత్వంలో మాజీ సీఎం వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆగం చేశారని ,ఆ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరడంతో గ్రామంలో ఉన్న లబ్ధిదారులందరికీ, పేదవారికి చిరకాల కోరిక తీర్చడానికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి కల నెరవేర్చడం జరిగిందని అన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన స్కూల్ భవనాలను సిసి రోడ్లను పూర్తి చేస్తామని అన్నారు. ఎంతమంది అర్హులున్న అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని అన్నారు. ఆనాటి సీఎం మోసం చేసిన విషయం అందరికీ తెలుసని వాసాలమర్రి దత్తత తీసుకొని గ్రామాన్ని రోల్ మోడల్ గా చేస్తానని అదేవిధంగా రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చేస్తానని అన్నారని గ్రామాన్ని అభివృద్ధి చేయనోడు రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారని అన్నారు .ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మను చూపించి ఓట్లు వేయించుకొని పేదవాడి కలను బొమ్మలకే పరిమితం చేశారని అన్నారు. చివరికి ఒక చిన్న గ్రామానికి కూడా ఒక ఇల్లు కట్టించలేక పోయాడని అన్నారు .ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 6500 కోట్లు అసలు, మిత్తి కడుతున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం, 500 కే సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా పథకం, పేదవాడికి సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. పేదింటి విద్యార్థులకు 40% మెస్ చార్జీలు, 200 శాతం కాస్మటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. తెలంగాణ లో 22,500 కోట్ల తో మొదటి విడత నిధులను మంజూరు చేసి 20 లక్షల ఇళ్లను కట్టడమే లక్ష్యమని అన్నారు. 400 నుండి 600 చదరపు గజాల్లో నిర్మించుకోవాలని నాలుగు విడతల్లో ఐదు లక్షల రూపాయలను అందజేయనున్నట్లు తెలిపారు? రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న పేదోడి ఇంటికలను సహకారం చేయాలని ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ధరణి తీసుకువచ్చి రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఆగం చేసిందని ప్రజలు ఆగం కావద్దని భూభారతి చట్టంతో అందరికీ పూర్తి భద్రత, న్యాయం 2025 చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని ఇది ఒక అద్భుతమైన చట్టమని మీ సమస్యలను మీ గ్రామానికి వచ్చి పరిష్కరించే చట్టం చుట్టం లాంటిదని అన్నారు. పలు మండలాల్లో, జిల్లాల్లో 1000 మందికి పైగా సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదోడికి అండగా, భరోసాగా ,పక్షపాతి ధోరణితో అన్ని విధాలుగా పాలన చేస్తున్నామని అన్నారు. చెప్పిన మాటలను ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని అన్నారు. గత ప్రభుత్వం తప్పులను ఒప్పులుగా సోషల్ మీడియా వాడుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అన్యాయం చేశారని అన్నారు. అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు. ప్రభుత్వ విప్**

గత ప్రభుత్వం పదేళ్లలో ఏ ఒక్క పేదవాడికి ఒక్క ఇల్లు



నిర్మించలేదని, ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు తెలియడంతో పాటు శవాల మీద పేలాలు చేరుకునే రాజకీయం చేశారని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. వాసాలమర్రిలో ఆయన మాట్లాడుతూ



వాసాలమర్రి గ్రామానికి కేసీఆర్ చేసిన గాయానికి సీఎం రేవంత్ రెడ్డి మందు పెడుతున్నారని అన్నారు. వాసాలమర్రిని బంగారు వాసాలమర్రిగా చేస్తానని బంగాళాఖాతంలో పడేశారని అన్నారు. మూఢనమ్మకాల పిచ్చోడు చేసిన పనికి గ్రామమంతా బలైపోయిందని అన్నారు. గ్రామంలో అభివృద్ధి తో పాటు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండను ఇస్తామని అన్నారు. ఈరోజు లబ్ధిదారులకు ఉత్తర్వుల పత్రాలను అందజేయడం సంతోషంగా ఉందని, నాలుగు నెలల్లో ఇండ్లను పూర్తి చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల మందికి ఇండ్లను ప్రభుత్వం అందజేస్తుందని, అందులో 3500 ఇండ్లను ఆలేరు నియోజకవర్గం కేటాయించడం జరిగిందని అన్నారు. వాసాలమర్రి గ్రామానికి 227 ఇండ్లను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను అందరిని గత ముఖ్యమంత్రి ఆగం చేశాడని గ్రామంలో స్కూలు, ఇండ్లను కూలగొట్టి ఫామ్ హౌస్కే పరిమితమైనాడని అన్నారు. యాదగిరిగుట్ట లో రోడ్డు బాధితులకు, ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఉపాధి కల్పించలేకపోయారని అన్నారు. గత ప్రభుత్వంలో వాసాలమరిలో 450 ఏళ్లకు పత్రాలు ఇచ్చారు కానీ ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి 1500 కోట్లతో అభివృద్ధి పనులు తెస్తే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. గంధ మల్ల గ్రామంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఐదు సంవత్సరాల్లో ఏ ఊర్లో ఇల్లు లేని వాళ్లు ఉండొద్దని ఇందిరమ్మ పాలన లక్ష్యమని అన్నారు. ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ప్రతిపక్ష నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ, చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ పాలన వాసాలమర్రి గ్రామమే నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కాని చేతల ప్రభుత్వం కాదని అన్నారు. రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులను సంప్రదించాలని అన్నారు. పది ఏళ్లలో చేయని అభివృద్ధిని 18 నెలల్లో చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక అసూయ పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ,జిల్లా కలెక్టర్ హనుమంతరావు ,అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి ,భాస్కరరావు, ఆర్డీఓ కృష్ణారెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మట బాబు అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



హైదరాబాద్‌లో ప్రారంభమైన మెగా రెసిడెన్షియల్ ప్రాజెక్ట్

# ది కాస్కేడ్స్ నియోపోలిస్

**రూ. 3169 కోట్లతో 63 అంతస్తులతో 217 మీటర్ల ఎత్తైన నిర్మాణం**



**హైదరాబాద్, జూన్ 19, మన సాక్షి**

జీహెచ్ఆర్ ఇన్‌ఫ్రా , లక్ష్మీ ఇన్‌ఫ్రా మరియు అర్బన్‌బ్లాక్స్ రియాలిటీ ప్రమోటర్ల ఉమ్మడి భాగస్వామ్య సంస్థ అయిన జీహెచ్ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్ పి, ఈరోజు “ది కాస్కేడ్స్ నియోపోలిస్” పేరిట రూ. 3169 కోట్లతో లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తోన్నట్లు వెల్లడించింది. ఇది హైదరాబాద్‌లో విలాసవంతమైన జీవనాన్ని పునర్నిర్వచించనుంది. దాదాపు 217 మీటర్ల ఎత్తుతో ఐదు 63 అంతస్తుల టవర్లు కలిగి ఉన్న ఈ ప్రాజెక్ట్, సమకాలీన డిజైన్, పర్యావరణ అనుకూల జీవనం మరియు స్మార్ట్ హోమ్ ఆటోమేషన్ ల అద్భుత సంగమంతో ప్రతిష్టాత్మక ల్యాండ్‌మార్క్‌గా (మార్చి 2030 నాటికి కొనుగోలుదారులకు అప్పగించడం లక్ష్యంగా పెట్టుకుంది) మారనుంది. వ్యూహాత్మకంగా నియోపోలిస్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ 7.34 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. ఈ ప్రాజెక్టులో 1,189 అద్భుతంగా రూపొందించబడిన 3%దీఎఖ% మరియు 4%దీఎఖ% అపార్ట్‌మెంట్‌లు ఉంటాయి, ఇవి విశాలమైన 2,560 చదరపు అడుగుల నుండి ఆకర్షణీయమైన 4,825 చదరపు అడుగుల వరకు విస్తరించి ఉంటాయి, వీటితో పాటు 54వ అంతస్తులో ప్రైవేట్ కొలనులను కలిగి ఉన్న 10 ప్రత్యేకమైన ట్రిపుల్ పెంట్‌హౌస్‌లు ఉంటాయి. ఏడు అంతస్తులలో పార్కింగ్ (2 బేస్‌మెంట్ ం 5 పోడియం) ఉండటం వల్ల అపార్ట్మెంట్ నివాసితులకు తగినంత స్థలం, భూమి మీద మరియు ఆకాశ హర్మ్య స్థాయి సౌకర్యాల పరంగా భరోసా కలుగుతుంది, సమగ్ర ఆరోగ్యం , పర్యావరణ బాధ్యతకు ప్రాధాన్యతనిచ్చే లగ్జరీ మరియు స్మార్ట్ లివింగ్ స్పేస్‌ల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఈ ప్రాజెక్ట్ జాగ్రత్తగా రూపొందించబడుతుంది.ప్రముఖ ప్రపంచ వాస్తుశిల్పులు భవిష్యత్ నిర్మాణాన్ని రూపొందించడానికి ముందుకు వచ్చారు. ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా అనేక దశాబ్దాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ది కాస్కేడ్స్ రూపొందించబడుతుంది. యుహెచ్ఏ లండన్ (కాన్సెప్ట్ ఆర్కిటెక్ట్), కూపర్స్ హిల్ సింగపూర్ (ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్), స్టూడియో హెచ్ బి ఏ సింగపూర్ (ఇంటీరియర్ డిజైన్ – సౌకర్యాలు) మరియు బురో హాపోల్డ్ (యుకె) (స్ట్రక్చరల్ ఇంజనీరింగ్) వంటి ప్రముఖ ప్రపంచ కన్సల్టెంట్ల నుండి అమూల్యమైన సూచనలు మరియు సలహాలతో అభివృద్ధి చేయబడుతున్న ఈ టవర్లు ప్రకృతిలో ఉన్న జలపాతాల నుండి ప్రేరణ పొందాయి. నివాసితులకు జీవన అనుభవాన్ని మెరుగుపరిచే రీతిలో భద్రతా సేవలు మరియు ధృవపత్రాలు క్విన్టెసెన్షియల్లీ ద్వారా అంతర్జాతీయ భద్రతా సేవలు నివాసితులకు అపూర్వమైన ప్రయోజనం చేకూరుస్తాయిబీ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన అనుభవాలను పొందేందుకు అనువుగా



వివేకవంతమైన రీతిలో వ్యక్తిగతీకరించిన జీవనశైలి నిర్వహణ సేవలను అందించడం దీని లక్ష్యం. ప్రయాణం నుండి ప్రత్యేకమైన మరియు అనుకూలీకరించిన అభ్యర్థనల వరకు ప్రతిదానినీ తమ కస్టమర్ల కోసం సౌకర్యవంతంగా అందుబాటులోకి తీసుకురావటమే వారి గ్లోబల్ నెట్‌వర్క్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ వెల్ ( %ఔజుూా%) ప్రీ-సర్టిఫికేషన్ (సాధించిన తర్వాత, ఇది దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి నివాస ప్రాజెక్ట్ కావచ్చు) మరియు ఐజిబిసి ప్లాటినం ప్రీ-సర్టిఫికేషన్‌ను కూడా లక్ష్యంగా పెట్టుకుంది. ఆరోగ్యం, సంక్షేమం మరియు పర్యావరణ నిర్వహణ కోసం ప్రపంచ ప్రమాణాలను సాధించాలనే అచంచలమైన నిబద్ధతను ఇది ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టులో విద్యుత్ పొదుపు వ్యవస్థలు, అధిక-పనితీరు గల నిర్మాణ సామగ్రి, కామన్ ఏరియాలకు సౌరశక్తి, వర్షపు నీటి సేకరణ మరియు ఇండోర్ వాతావరణాన్ని మెరుగుపరచడానికి అధునాతన గాలి శుద్ధీకరణ వ్యవస్థలు భాగంగా ఉంటాయి. ఇవి ఈ ప్రాజెక్ట్ కార్బన్ పాదముద్రను గణనీయంగా తగ్గిస్తాయి మరియు పర్యావరణ అనుకూల జీవన పద్ధతులను ప్రోత్సహిస్తాయి .“జీవితం యొక్క నిజమైన సారాంశం శారీరకంగా మరియు భావోద్వేగంగా ఆరోగ్యంను పెంపొందించే ప్రాంగణాలను సృష్టించడంలోనే ఉందని మేము నమ్ముతున్నాము. నియోపోలిస్ ఒక ప్రాంతంగా అనేక పచ్చని ప్రదేశాలు మరియు ఇరువైపులా అధిక మొత్తంలో చెట్లను కలిగి వున్న విశాలమైన రోడ్లను కలిగి ఉంటుంది , ఇది ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది.” అని జీహెచ్ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్ పి భాగస్వామి, (జిహెచ్ఆర్ ఇన్‌ఫ్రాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) శ్రీ కార్తీష్ రెడ్డి ఎం అన్నారు. ఆయనే మాట్లాడుతూ “వీటితో పాటు, ది కాస్కేడ్స్ నియోపోలిస్ అనేది ల్యాండ్‌స్కేప్డ్ గార్డెన్స్ నుండి వెల్‌నెస్ జోన్‌ల వరకు సమగ్ర వెల్‌నెస్‌పై దృష్టి సారించడం ద్వారా విలాసవంతమైన జీవనానికి మించి ముందుకు సాగడానికి రూపొందించబడింది. ఇది అపార్ట్మెంట్ నివాసితులు కేవలం నివసించటానికి మాత్రమే కాకుండా అభివృద్ధి చెందడానికి సహాయపడే జీవన అనుభవాన్ని అందించడం గురించి. “ అని అన్నారు. “మేము ఇక్కడ నియోపోలిస్‌లో అసాధారణమైనదాన్ని నిర్మిస్తున్నాము. దీనిని నిజం చేయడానికి మేము మా కొన్ని కీలక బలాలు లేదా ప్రత్యేకతలపై ఆధారపడుతున్నాము. ఆలోచన, యుఎస్ పి లు మరియు ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయటం పరంగా మా అనుభవంపై మా నమ్మకంబీ రెరా రిజిస్ట్రేషన్‌తో సహా అవసరమైన అన్ని ఆమోదాలతో చట్టపరమైన అనుమతులుబీ ఎస్ బి ఐ నుండి రూ. 900 కోట్ల మంజూరు మరియు ప్రాజెక్ట్‌కు సజావుగా నిధుల ప్రవాహంతో సహా సరైన నిధి ప్రణాళికబీ సకాలంలో పూర్తి చేయడం, ప్రాజెక్టులను నివాసితులకు చెప్పిన సమయానికి అప్పగించటమనే మా గ్రూప్ సంస్థల విశ్వసనీయత వంటి అంశాలపై మా నమ్మకాన్ని ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ అంశాలు పెట్టుబడిదారులు మరియు కొనుగోలుదారులు, ఇద్దరి విశ్వాసానికి ఎల్లప్పుడూ దోహదపడతాయి” అని జీహెచ్ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్ పి యొక్క భాగస్వామి శ్రీ లక్ష్మీ నారాయణ జి (లక్ష్మీ ఇన్‌ఫ్రాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) వ్యాఖ్యానించారు. “డెవలపర్లుగా, మేము ప్రతి ప్రాజెక్ట్‌కీ ప్రత్యేకమైనదాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తాము . ఈ అభివృద్ధి దానికి నిజమైన నిదర్శనం” అని జీహెచ్ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్ పి భాగస్వామి శ్రీ శరత్ వి (అర్బన్‌బ్లాక్స్ రియాలిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు) వివరించారు. ఆయనే మాట్లాడుతూ “ప్రపంచ స్థాయి జీవన అనుభవాన్ని నిర్ధారించడానికి మేము తాజా డిజైన్ మరియు జీవనశైలి ధోరణులను జాగ్రత్తగా అనుసరిస్తున్నాము, నాణ్యమైన ఫీచర్లు మరియు సౌకర్యాలను మిళితం చేసాము, తద్వారా ప్రపంచ శ్రేణి జీవన అనుభవాలను అందించనున్నాము. ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఆకర్షణలలో ఆకర్షణీయమైన గ్లాస్ లిఫ్టర్‌లతో కూడిన ప్రత్యేకమైన స్కై లాంజ్, రూఫ్‌టాప్ ఇన్ఫినిటీ పూల్‌ను కలిగి ఉన్న ఉత్కంఠభరితమైన స్కై గార్డెన్, ప్యాడిల్ టెన్నిస్, పికిల్ బాల్ కోర్ట్, అంకితమైన యోగా డెక్ మరియు అవుట్‌డోర్ జిమ్ ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో రెండు హెలిప్యాడ్‌లు, అన్ని టవర్లను అనుసంధానించే స్కై బ్రిడ్జి మరియు 200,000ం చదరపు అడుగుల విశాలమైన 7-అంచెల సౌకర్యాలు ఉంటాయి, వీటిలో విలాసవంతమైన 50,000ం చదరపు అడుగుల క్లబ్‌హౌస్ కూడా ఉంటుంది” అని అన్నారు.